నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు
జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES

# స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ చేస్తం

- ఆటో కార్మికులను ఆదుకుంటం.. ఫిట్‌నెస్, పర్మిట్ ట్యాక్స్ జీరో చేస్తం
- కడియంను గెలిపిస్తే అడిగినవన్నీ ఇచ్చే బాధ్యత నాది.. శ్రీహరి చరిత్ర చాలా పెద్దది
- ఆయన వస్తే ఘనపురం బ్రహ్మాండంగా అభివృద్ధి అయితది
- శ్రీహరికి టికెటిచ్చినా డాక్టర్ రాజయ్యను చిన్నచూపు చూడం
- ఆయన మంచి పదవిలో ప్రజాసేవలో ఉంటడు
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్




అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, అభ్యర్థి కడియం శ్రీహరి

'బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించండి.. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ చేస్తం.. ఆటో కార్మికులను ఆదుకుంటం.. ఆటోలకు ఫిట్‌నెస్, పర్మిట్ ట్యాక్స్ జీరో చేస్తం.. శ్రీహరికి గొప్ప చరిత్ర ఉన్నది.. ఆయనను గెలిపిస్తే మీరు అడిగినవన్నీ ఇచ్చే బాధ్యత నాది' అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ శివారు శివారెడ్డిపల్లిలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు కనీవినీ ఎరుగని తీరులో తరలివచ్చిన ప్రజలనుద్దేశించి బీఆర్ఎస్ అధినేత మాట్లాడారు. శ్రీహరికి టికెటిచ్చినా డాక్టర్ రాజయ్యను చిన్నచూపు చూడబోమని, ఆయనకు కూడా బ్రహ్మాండమైన హోదా ఉంటుందని, మంచి పదవిలో ప్రజాసేవలోనే ఉంటారని, అందులో ఎలాంటి అనుమానం వద్దని సీఎం స్పష్టం చేశారు. 'శ్రీహరి మంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు ఘనపురం అభివృద్ధి, రైతులు, ప్రజల కోసం ఎట్లా తండ్లాడిండో మీ అందరికీ తెలుసు.. ఆయనను గెలిపిస్తే ఘనపురం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది' అని స్పష్టం చేశారు.

- జనగామ, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)

మార్మోగిన 'గులాబీల జెండలే రామక' పాట

ఆకట్టుకున్న కళాబృందాల ఆటపాటలు

అంచనాకు మించి స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్

## స్టేషన్.. ఘనహోరు

దండులా కదిలివచ్చిన జనం

- మధ్య పేజీలో





స్టేషన్‌ఘన్‌పూర్ సభకు భారీగాతరలివచ్చిన జనం

## కాంగ్రెస్‌కు ఓటేస్తే దందాల రాజ్యమే..

- 60 ఏళ్లలో ఏమీ చేయలేదు.. ఇప్పుడేం చేస్తుంది
- దేవుడిపై రాజకీయాలు చేయడానికి సిగ్గుండాలి
- భూపాలపల్లిని దోచుకోవడానికి ఎదురుచూస్తున్నారు
- మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి
- ఇంజినీరింగ్ కళాశాల, పరిశ్రమలు, ఐటీ టవర్ తీసుకువస్తా
- యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

10



కారల్ మార్క్స్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

## ఆశీర్వదించి గెలిపిస్తే రుణం తీర్చుకుంటా

- మీ సహకారంతోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చా..
- అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా..
- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..
- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- తాడ్వాయి మండలంలో ఇంటింటా ప్రచారం

3



తాడ్వాయి మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతికి స్వాగతం పలుకుతున్న మహిళలు